కథానిక

వాస్తవ జగత్తులో

సరసమ్మ సంసారం

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

రంగయ్య కసలు "సుబ్బులు" నిస్తారకు న్నారు. కాని వంకటాద్రి ధర్మమా అని రంగయ్యకు, సరసమ్మకు "బాజాబజింత్రీలతో" పెళ్ళయింది అంటే రంగయ్య ఆ ఇంట్లో పెద్దల్లుడయ్యాడన్న మాట. స్థూలం ఉన్నతించా మన చాయ గలిగిన కాయం, విశాలమైన ఫాలం, ఆజానుబాహువులు, నొప్పమ పూర్ధ్వ పుండ్రాలు, దానికి తగ్గట్టు చొక్కాకూడా ఉండదు, ఇది రంగయ్య ఆకారం. సన్నగా పొడుగైన శరీరం, సౌందర్యం, నిరాడంబరం గలిగి భర్తకనువైన గుణాలుకలదే సరసమ్మ.

తన తండ్రి సుబ్బన్నకు మొదటి సంబంధానికి యిద్దరు పిల్లలున్నప్పటికీ, రెండో సంబంధం పెళ్లాం "పిచ్చమ్మ"కు రంగయ్య తర్వాత ఇంకో కొడుకు, ముగ్గురు కూతుళ్లు వున్నప్పటికి "రంగయ్యంటే" సుబ్బయ్యకు పిచ్చమ్మకు ఎందుకనో అమితమైన ప్రేమ. అందువలన రంగయ్య ఇద్దరి చేతుల్లోను అల్లారు ముద్దుగా పెరిగాడు. ఒకసారి సుబ్బన్న రంగయ్యను, రెండో కొడుకు నారాయణ్ణి, పిల్చి చెరో "కాని"యిచ్చాడు. ఆ కాన్లు పట్టుకొని యిద్దరు బజారు కెళ్ళారు. తిరిగి ఇంటికొచ్చారు, రాగానే నారాయణా! కానీ ఏం జేశావురా! అని అడిగాడు సుబ్బన్న. కారప్పూసకొనుక్కున్నానన్నాడు. రంగయ్యను కూడా పిల్చి అడిగాడు. నువు కానీయిస్తే నేను "కోంటింటె" కెళ్ళి 3 కాన్లు తెచ్చానని చెప్పి ఎంతో సంబరంగా జారిపోతున్న లాగూ జేబులోంచి 3 దమ్మిడీలు తీసిచూపించాడు రంగయ్య. సుబ్బన్న ఓ చిరునవ్వునవ్వి వీపుమీద నిమిరి, వృద్ధిలో కొస్తావురా నాయనా! అన్నాడు. అప్పటినుంచీ రంగయ్యంటే అభివృద్ధిలోకొస్తాడని, తెలివిగలవాడవుతాడని సుబ్బన్నకు నమ్మకం. ఆ కొడుకు నందుకనే "కాలు కదిపితే అరిగిపోతాదేమో" అన్నట్టు పెంచారు.

సుబ్బన్న చదువుకున్న వాడవడంచేత, వున్న యిరవై యెకరాల కొండ్ర పొలం కిచ్చిన కట్టు వ్యవహారాల్లో "అల్లి కెల్లి" ఎలికట్లీ" చేసి నాలుగురాళ్లు సంపాదించేవాడు. కోర్టు వ్యవహారాల్లో మంచి చాకచక్యంతో వుండడంవల్ల, అసలు సుబ్బన్న వంశం, పూర్వమే కొంత పేరు ప్రఖ్యాతులు కలది గనక చాలా పేరు పొందాడు—

రంగయ్య చదువుకుంటూ చదువుతో పాటు తనకూడా పెరుగుతున్నాడు. నారాయణక్కూడా చదువు చెప్పించారు. కాని, యేదో తాత్కాలికంగా నాలుగక్షరాలొచ్చినా నారాయణకు చదువబ్బలేదు. రంగయ్యకు మాత్రం పదేళ్ళు నిండాక కొంచెం సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు చెప్పించాడు. ఆ చదువైనా పదహారేళ్లు వచ్చేదాకా చెప్పించాడు. ఇంట్లో కూచో పెట్టాడు. ఆ వూళ్ళో అంతకంటే యెక్కువ చెప్పే బళ్ళు లేకపోవడంవల్ల, కొడుకుమీద ప్రేమకొద్దీ, పొరుగూళ్ళో వుంచలేకాను. అన్నేళ్ళొచ్చినా, రంగయ్యను కాలిపిసీళ్లైనా తేనిచ్చేవారు కారా తల్లిదండ్రులు. పాపమాపిచ్చేమ్మే, పగలైతే విధిలోను, నూతివగ్గర, మగవాళ్లుంటారని సిగ్గేసి, తెల్లవారకుండా యిన్ని నీళ్లు తెచ్చుకొనేది. వృద్ధిలోనికి రావలసిన కొడుకేమో! వూరికే కూర్చోపెట్టటం యిష్టంలేక సుబ్బన్న ఆ వూళ్ళోనే వున్న "రెడ్డి ఫ్యాక్టరీ"లో ప్రవేశపెట్టాడు. ఫ్యాక్టరీలో వుండడానికిపూర్వమే "సరసమ్మకు రంగయ్యకు" పెళ్లయింది. రంగయ్య ఆ ఫ్యాక్టరీలో కెళ్లి వుండినట్టుండక ఆ మిమన్ దగ్గరకెళ్లి ఏదో చేశాడు. దాంతో చెయ్యిరిగింది. సుబ్బన్న "ఉద్యోగం వద్దు, ఏమీవద్దు "ఇంట్లో కూర్చో" అని ఫ్యాక్టరీలో ఉద్యోగం మానిపించి, దాపులోవున్న పొరుగూళ్ళో ఎవరో! పెద్దమనిషి 'విరిగిన వాటికి' కట్లు కడతాడంటే విని అక్కడికి తీసికెళ్లి కట్లుకట్టిస్తున్నాడు. రంగయ్య కట్లు కట్టించుకుంటూనె ఆకట్టే తీరి ఆకిళ్లపొనాలు, పట్లు, నేర్చుకున్నాడు. కొడుకు చెయ్యి నయం అయ్యాక సొంతూరుకి తీసుకొచ్చాడు సుబ్బన్న.

క్రమంగా ముగ్గురాడపిల్లలకూ తగిన సంబంధాలు చూచి పెళ్లిచేశాడు, ఆడపిల్లలకంటే పెద్దవాడు, రెండోవాడు అయిన నారాయణక్కూడా పెళ్ళయింది. మూడో ఆడపిల్ల పెరిగి పెద్దదవకుండానె "పిచ్చమ్మ" పెద్దల్లు డొచ్చాడుగదా! అని బాగా చీకటుండగానే లేచి నూతికెళ్లి, నీళ్లుతోడుకుని, ఆవాళ, నాలుగు చినుకులు పడడంచేత, కాల్జారి నూతిలో పడి చచ్చిపోయింది. తెల్లవారితే పండగనగా. మొదటి సంబంధం కొడుకు లిద్దరూ పంపకాని గ్రామాంతర నివాసాలేర్పరచుకున్నారు. నారాయణకూడా వేరే కాపరం పెట్టాడు. సరసమ్మ కాపరాని కొచ్చింది. సరసమ్మ సుబ్బన్న మావగారంటే భయం భక్తి రెండూ కలిగి మెలిగేది. సరసమ్మ యీడొచ్చి కాపరానికొచ్చింది మొదలు ఒక్క క్షణమైనా కాళీ వుండేదికాదు. చాకిరీ యెక్కువ. సామాన్య కుటుంబమయినా సుబ్బన్నకు రంగయ్యకు మేలుమేలుతిన్లు కావాలయ్యే! సుబ్బన్న కోపానికి, సరసమ్మ ఓర్పుకి సరిపోయేది. ఏంకూర వండాలో మామగారు చెప్పితేనేగాని వండేదిగాదు. ఒక్కొక్కరోజున "సుబ్బన్న" పెండ్లంకూరవండమని చెప్పి, తిండిదగ్గరకొచ్చేప్పటికి, కాకరకాయకూర కావాలనేవాడు తట్టెడుకోపంతో! పాపం! ఆ మహాతల్లి సరసమ్మ విసుక్కోకుండా "గబగబా"వండిపెట్టేది. ఏంచేస్తుందిపాపం! కన్నతల్లేమెచ్చిన మాటేళ్ళకే కాటికాపరం పెట్టిందాయె. ఆతల్లన్నా వుంటే వెనకాల ఆసరాగా వుండేది. సరసమ్మతమ్ములు యిద్దరు-పెద్దవాడు మునసబు. రెండోవాడు పెళ్లి చేసుకున్నాడుగాని పెళ్లాం యింకా కాపరానికి రాకపోవడంవల్ల వాడు సరసమ్మ దగ్గరే వుంటున్నాడు.

మామగారు విసుక్కున్నా కసరుకున్నా ఒళ్ళొక్కప్పుడు రంగయ్యతో చెప్పియేడ్చేది. అప్పుడు రంగయ్య కళ్లనీళ్లు తుడిచి "పిచ్చిదాన! ముసలాయనన్నంతకాలం నిన్నేమైనా అంటే అంటాడుగాని ఆయన పోయాక నిన్నెవరే మంటారే" అని ఊరడించేవాడు. సరసమ్మ సుశీల; పరపురుషుణ్ణి కన్నెత్తి చూడదు. ఒకరోజున వాకిట్లో చెంబులు తోముకుంటుంటే, ఆ వూళ్ళో వెంకట్రామయ్య అనే పెద్దమనిషి వచ్చి పిల్లా! రంగయ్యవున్నాడా? అని అడిగాడు. దాంతో సరసమ్మ గుండెపడి చేతులోవున్న చింతపండు గిరవాటేసి "ఆరి మీసాలెంక, వచ్చినావా! నీకు నేను పిల్లనంటరా!" అని అదేటిట్టడం మొదలెట్టింది. వెంకట్రామయ్యడిగిన ప్రశ్నకు సమాధానం లేదు సరిగదా మొహం వాచింది. ఇంతెందుకు, ఒకసారి రంగయ్య ఏదోకోపం మీద తొందరపడి "లంజ" అని అంటే సరసమ్మ భర్తతో అరుమాసాలు మాట్లాడితే ఒట్టు. ఆ అరుమాసాల తర్వాతైనా ఆడబిడ్డలూ వాళ్లు వచ్చారు కాబట్టి భర్తతో మాటాడక తప్పింది కాదు. సరసమ్మంటే సామాన్యంకాదు.

సరసమ్మకు యిరుగూ పొరుగూ లేదు. సుబ్బన్న బయటి కెళ్ళనిస్తేగా! సుబ్బన్నను చూచి భయపడి సరసమ్మదగ్గరకి పొరిగింటి కూడా వచ్చేవారు కాదు. మామగారు చూడకుండా పొరుగువాళ్లకు బియ్యం అప్పిచ్చేది. ఆ అప్పు తీర్చిన బియ్యం అన్నం వండిన నాడున్నాయన్న మాటే మామ కళకాలు పొరుగు వాళ్లు బియ్యం తెచ్చివండితే తనింట్లో బియ్యం కంటే అవి మంచివైనా సరే! "తెచ్చావ్ బంగారం యిచ్చి మట్టిని! నీహస్తం భస్మం కాను" అని తిట్టిపోశేవాడు.

రంగయ్య తనకు కొడుకులు పుడితే సరసగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల పేర్లు లగ్నాల ప్రకారం పెట్టాలనుకున్నాడు. కొంచెం సరసమ్మ కూతనకూ దైవభక్తి వుండేది. రంగయ్య సంస్కృతం, తెలుగుల్లో కొంచెం జ్ఞానం వున్నవాడు కాబట్టి, ఓ వంక జ్యోతిషం చదువుకుంటూ వూళ్లో కొంతమందితో కలిసి డ్రామాలు ప్రాక్టీస్ చేస్తూ, డబ్బాకలేనివాడు కాబట్టి, సాయంకాలం సత్రంలో ఓ యిరవైమంది కస్తూంటే వారు, పురాణం చెబుతూండేవాడు ఏ రామాయణమో! భారతమో!

సరసమ్మ కడుపుపండింది. రత్నాల్లాంటి ముగ్గురు కొడుకుల్నీ ఒకే ఒక కూతుర్నీ కనింది. రంగయ్యసంకల్ప పెట్టిదో గాని, లగ్నాలకు సరిపోయేట్టు ముగ్గురికీ దైవానుగ్రహంవల్ల "బ్రహ్మ, విష్ణు, మహేశ్వరు"ల పేర్లు సరిపోయినయి. రంగయ్యకడుపు చెరువయింది. పెద్దకొడుక్కి "బ్రహ్మానందరావు"ని, రెండోవాడికి "కృష్ణ"ని, మూడోవాడికి "శంకరరావు"ని పేర్లు పెట్టాడు. కూతురికి "సత్యవతి" అని పేరు పెట్టాడు. అందరికీ సలక్షణంగా చదువు చెప్పిస్తున్నాడు రంగయ్య.

నారాయణకీ నారాయణపెళ్లాం శారదకీ తుణం పడదు. ఏం చేస్తాడు-సుబ్బన్న చేతా డాపని. నారాయణ చిన్నప్పట్నించీ బాగా ఖర్చుదారు వడడం, అల్లరి చిల్లరిగా తిరగడం, చివరికి యింటా వంటా తిని ఆ మాయదారిత్రాగుడు అలవాటునుచూచి, ఉన్న నాలుగెకరాలు తగలేస్తాడని చెప్పి ఆ కొండ్ర కాస్తా శారదపేర పెట్టాడు. అందువల్ల శారదా శారదతల్లీ కలిసి నారాయణ్ణి జుట్టుపట్టుకుని ఆడిస్తున్నారు.

బ్రహ్మానందం తొమ్మిదో తరగతి తప్పడంచేత రంగయ్య వ్యవసాయంలో దింపాడు. ఆ వాతావరణంలో అరిగేరిన బ్రహ్మానందం కాయకష్టం చేసి, యిద్దరి మనుషులపాటు పడేవాడు. సాయంత్రం అయింది. కొంచెం నెలుకు మాత్రముంది. బ్రహ్మానందం పొలాన్నుంచీ వచ్చాడు. రంగయ్య అరుగుమీద కూర్చొనివున్నాడు. సరసమ్మ గుమ్మంలో కూర్చునివుంది. సుబ్బన్న లోపల కాయితాలేవో సర్దుకుంటున్నాడు—నారాయణ వచ్చి "బ్రహ్మానందం" అని కేక వేశాడు. ఆకేకవిని "బాబాయ్" అని ఒక్కగంతు వేశి నారాయణదగ్గరకొచ్చాడు బ్రహ్మానందం. యింటి ప్రక్కనున్న కేపట్టుగిందకి తీసికెళ్ళాడు బ్రహ్మానందాన్ని. అక్కడ కూర్చున్న సరసమ్మ రంగయ్యా "ఓరోరం వచ్చిన దగ్గరనుంచీ రాని నారాయణయీవాళ వచ్చాడేమ" అని విస్తుపోయి చూస్తున్నారు చెట్టుక్రింద నారాయణ, బావమరదులూ అత్తా భార్యా కలిసి కొట్టి చెల్లిపొమ్మన్నారనీ యింక నేనా సంసారం చెయ్యలేననీ చెప్పాడు బ్రహ్మానందంతో! ఈమాటలన్నీ గాలిపాటువల్ల చూచాయిగా విన్నాడు అరుగుమీద కూర్చున్న రంగయ్య! చూస్తూండగానే బ్రహ్మానందం పరుగెత్తుకొచ్చి, యీ విషయం తాతతో చెప్పి, తాత వద్దుండు అంటూండగానే! కట్టు యేమీ సమయానికి దొరక్కపోవడంచేత, పెట్టెచాటునున్న పెద్ద గొడ్డలి తీసుకుని బుజాపెట్టి పరిగెత్తాడు. ఏంకొట్టకు దస్తారో అని వెనకాలే రంగయ్యకూడా వెళ్ళాడు. బ్రహ్మానందం నారాయణా కలిసి నారాయణ బావమరదిని చన్నేట్టు తన్నారు. ఇంట్లోంచి బావగారని, గౌరవనీయులని తలచకుండా, వచ్చి అరుగుమీద కూర్చున్న రంగయ్య మొహానవున్నూరింది. రంగయ్య పొగుడుగా బట్టి తుడ్చుకొనిమాత్రం వూరుకున్నాడు-అంతటితో వూరుకోక శారద కిటికీవగ్గర కొచ్చి తిడుతోంది - అదిచూచి బ్రహ్మానందం కిటికీ వూచలుపట్టుకున్న ఆ కర్ర మీద గొడ్డలి మడం తిప్పి ఒక్కటే దెబ్బ కొట్టాడు. దాంతో శారదా శారదతల్లీ యిల్లువదిలి పొరుగింటికి పారిపోయారు.

నారాయణా బ్రహ్మానందం ఆ యింటికి తాళంవేసి మర్నాడు రంగయ్యతో శారద మీద భూమినిమిత్తం దావావేయించారు. కోర్టులో నారాయణ నెగ్గాడు. కొంత భూమి యితనికి వ్రాయించారు. నారాయణ మాత్రం ఎక్కడుంటాడు. పరే రంగయ్య యింట్లో పడిన పెడుతోంటే తిని కాలం గడుపుతున్నాడు.

రంగయ్య అనార్కలీ, బొబ్బిలి, మొదలైన నాటకాలు ప్రిపేరయి అలహాబాద్‌లో ప్రదర్శించడానికి వెళ్ళాడు. కొడుకు తిరిగిరావడం ఆలస్యం అయ్యేసరికి కొడుకును చూడకుండా క్షణంకూడా వుండలేని "సుబ్బన్న" మంచమెక్కాడు. ఇటు మంచంఎక్కిన మామకు పరిచర్య చేస్తూ మరిదికి మామకు పిల్లలకి వండిపెట్టే ప్పటికి తడిసి మోపుడయ్యేది చాకిరీ. ఏడేళ్లు దాటిన కూతురుంది పనిమాత్రం చెయ్యనిచ్చేదికాదు-చదువుకోమనేది. ఆపనంతా తనే చేసుకునేది పాపం! రోజు లీలా గడుస్తుండగా రంగయ్యవచ్చాడు. ఇన్నాళ్ళ గ్గాను కనుపడిన కొడుకును మంచానున్న సుబ్బన్న గాఢంగా కౌగలించుకున్నాడు. మామగారికి చాకిరీ చెయ్యలేక సరసమ్మ కోపంగా ఒకరోజున "నేనీ బాదరబందీ పడలేను, నేనీ చాకిరీ చెయ్యలేను" అని అంది భర్తతో! శాంతమూర్తి రంగయ్య ఆమాట విని "నీకంత బాధగావుంటే మానాన్నకు నేను వండిపెడతాను. నువ్వు నాకు పిల్లలకు వండిపెట్టు" అన్నాడు మారు మాటాడలేక సుగుణవతి, లోకం అంటే భయంగల సరసమ్మ భర్తతో పని చేయించటం యిష్టంలేక మాటాడకుండ ఆచాకిరీ అంతా తానే చేస్తోంది.

సుబ్బన్న చచ్చిపోతూ, చచ్చిపోతూ తన పెట్టె సరసమ్మకిచ్చి రంగయ్యనుపిలచి నారాయణకు రెండోపెళ్ళి వద్దు పేటాకులూ వద్దు, ఆపాలం కాస్త వ్రాయించుకుని వాడు బ్రతికినంతకాలం నీ యింట్లోనే యింతే పిండాకూడు పడెయ్యండన్నాడు. అప్పటికి రంగయ్య ఏమీ మాటలాడక పోయినా, పరాపేక్షలేని రంగయ్య నారాయణకు సంబంధం చూచి పెళ్ళి చేశాడు. బ్రహ్మానందం చేతులారా కష్టపడి కూలీలతో ఒక్క అరు దూలాల యిల్లు కట్టి బాబాయి ప్రత్యేకంగా కాపరం ఉండడం కోసం యిచ్చాడు. నారాయణ తన భార్యతో కాపురంచేస్తున్నాడు.

సరసమ్మ కడుపుపండింది. తిరిగి ముగ్గురు పిల్లలుకలిగారు. మూడు పురుషరత్నాలే! అంటే మొత్తం ఆరుగురు వగ పిల్లలు రంగయ్యకు. తిరిగి నాలుగోవాడికి తన తండ్రి పేరు "సుబ్బన్న" పెట్టాడు. తర్వాతవాడికి కీర్తిశేషుడైన తనమామ రున్న "లక్ష్మీనారాయణ"పేరు పెట్టారు. తర్వాతవాడికి ప్రసాద్ అని పేరుపెట్టారు.

బ్రహ్మానందం వ్యవసాయం చేస్తూనే హిందీ గిందీ బాగా చదివాడు. చివరికి సి. పి. లో ఉద్యోగం సంపాయించాడు. ఆవూళ్లోనే అయిన సంబంధం చూచి బ్రహ్మానందానికి పెళ్లిచేశాడు రంగయ్య. తన పెళ్ళాన్ని తను తీసికొని పోయినాన్న ఆనిపించుకుంటూ ఉద్యోగంచేస్తున్నాడు. మిగతా 5 గురు బాగాచదివారు. అందరికి పెళ్లిళ్లయినయి. ఎవరి పెళ్ళాల్ని వాళ్లు తీసికొని ఉద్యోగాలకి పట్నాలు చేరారు. సత్యవతికూడ ఇద్దరబిడ్డలతల్లయి అత్తవారింటి దగ్గరే ఉంటోంది.-కాని ఇంతకడుపు పండింది సరసమ్మకు. అదృష్టవంతురాలు. తనుకన్న 6 గురు కొడుకులూ మట్పుక్రమర్లుగా ఉద్యోగాలుచేస్తున్నారు. అమితమైన ఆనందాన్ని సౌఖ్యాలు అనుభవిస్తున్నారు. కాని ఇన్నీ జరిగి నా సరసమ్మ చేతిలోవున్న "చీరి" కూడా తీసికున్నవాళ్లు లేకపోయారు.



ఒంటరియై విచారముగా యుండిన కాలేజి విద్యార్థిని



ఇప్పుడు బహుమానములను సంపాదించినది—

కృషెన్ చేసిన మేలుకు కృతజ్ఞత దెలుపుచున్నది కాలేజి చేరి ఒక ఏడాదికిమునుపే. నీత తన సౌందర్యమును పోగొట్టుకొనెను. స్నేహితులు కూడ పరలిరి. అలసిరై శ్రద్ధ లేదిదాయెను. చర్మ మంతయు చమటకాయమై మంట పెట్టెను. అందరూ ఆమెను మంద బుద్ధియనియు, ఏ చిన్నకారణమునకునూ కోపగించుకొనునని యు తలచిరి తుదకు. తాను కాలేజి వదలెదనని తల్లికి తెలియజేసినప్పుడు. మాతో శ్రీగారు "ప్రతి ఉదయము కృషెన్ వాడిచూడు" మని మంచి సలహా యిచ్చిరి.

ఒక ఏడాదైనవిమ్మట,తన తరగతిలో మధ్యమ పరీక్షయందు బహుమానము సంపాదించినదాయెను. "మంచి సౌందర్యము మరియు బుద్ధియు చేరియుండుట అదృష్టమే" అని స్నేహితులు చెప్పసాగిరి. అందుకు ఏకాలమందహాసముతో మాతో శ్రీగారిచ్చిన సలహా మనస్సుకు తెచ్చుకొనెను.

మనుష్యజాతిని బాధించే వ్యాధులలో సగము వ్యాధుల కారణము, లోపలి అచేతనమే. ఈ లోపలిచేతనము సరియుంచుకొనుటకు "ప్రతి దినవు చిన్న కృషెన్ డోజు" ఒక నమ్మకమైన సురక్షిత మార్గము. కృషెన్ ఆరు లోహంపణములు చేరికయై మీ లోపలి యింద్రియములను చర్కపంచి, రక్తమును పాడుచేయు వట్టి అక్కరలేని గబ్బునంతటిని బయటికి త్రోసివేయును. కృషెన్ మీకు సరియైన ఆరోగ్యమును, చూపులను తెచ్చును.

ఈనాడే కృషెన్ తెచ్చుకొండి. మందులవ్యాపారులందరి వద్దనూ పసుపు రంగు కార్డులలో అమ్మబడుచున్నది. వెల. రూ. 1-10-0.

KRUSCHEN SALTS

మీరు రూడ ఆ

కృషెన్ సేవనానుభవము పొందుడు

బహుమతి — గవర్నమెంటు రిజస్టర్డు నెం. 375. — గ్యారంటీ

గెలుపు సులభము! — రు. 10,000. — గట్టి నెం. 5.

ఆల్ కరెక్టుగా పూర్తిచేసిన ప్రతివారికి తన్ను ప్రైజుతోనూడ-రూ. 100/-ల బహుమతి అదనముగ యివ్వబడును.

మొదటి బహుమతి: ఆల్ కరెక్టు రు 5000 గ్యారంటీ.

రెండవ బహుమతి: మొదటి 3 వందల్లు కరెక్టు రు 3000 గ్యారంటీ.

మూడవ బహుమతి: ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు 2000 గ్యారంటీ.

ముగింపు తేది 11-6-49. — ఫలితములు 22-6-49.

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి 8 అణాలు. 12 ఎంట్రీలు రు 5.

35

ఇప్పుడు 5 గళ్లు గలవు. 5 నుండి 9 వరకు మొత్తం 35 పదునలు అంకెలను పేర్చుడు.

కరెక్టు సొల్యూషను మద్రాసు, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో డిపాజిట్ చేయబడినది.

మీ పేరు, అడ్రెసు విడి అక్షరములలో వ్రాసి తెల్లకాగితముపై ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. మనియార్డరు రశీదులు లేదా ఇండియన్ పోస్టలు ఆర్డరులు మీ ఎంట్రీలతో జతపర్చవలెను. అన్నివిషయములలోను మేనేజరు తీర్పుకాయము. న్యాయబద్ధమైనది.

కరెక్టు సొల్యూషనుకు ప్రైజులిస్టుకు మీ రుసుముతోపాటు 2 అణాలు చేర్చండి.

పేరు, అడ్రసు ఎంట్రీ అంకెలు. ఇంగ్లీషులో వ్రాయుడు.

మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రసుకు పంపవలెను.

కాంపిటీషన్ నెం. 5

గోల్డు డిగ్గర్ (ఎ. పి.)

9 శంభుదాస్ స్ట్రీట్, మద్రాసు 1.

"ఎనాసిన్" అనగా ఏమి?

ANACIN — TRADE MARK REGISTERED

ఎనాసిన్

ట్రేడ్‌మార్కు రిజిస్టరు కాబడినది

"ఎనాసిన్" మాదుపేరుతో వ్యవహరించు అస్పిరిన్‌మాత్రముకాదు. ఫెనాసిటిన్. కెఫీన్. క్వినైన్, అస్పిరిన్—ఈ నాల్గు ఔషధములు శాస్త్రీయముగా, పూర్తిగ శోధింపబడిన పరిమాణములలో కలపబడినవి.

"ఎనాసిన్" బిళ్లలో సరియగు మోతాదులలో చేర్చబడిన ఔషధములే దీని గుణమునకు కారణము. ఈ నాల్గుమందుల సమ్మేళనము ఒకేసారి పనిచేయుటవలన, తలనొప్పులు, రొంప, జ్వరములు, పళ్ళనొప్పి, ముఖమందలి నరముల బాధలు వాటితో బాధపడువారికి త్వరగా ఉపశాంతి నిచ్చును. ఈ "సహకారగుణము" వలన నరముల తీవ్రతకు విశ్రాంతికల్గి, ఆరోగ్యానుభవము కలుగును.

"ఎనాసిన్" రుజువుచేయబడిన వివరిక్షి. చాల సంవత్సరములనుండి. ప్రపంచమంతటను అస్పత్రులలోను, శస్త్రశాలలలోను. దంతవైద్యులచేతను ఉపయోగింపబడుచుండుటచే "ఎనాసిన్" యొక్క ఉత్కృష్టతకు వేరే నిదర్శనులు అనవసరము. అందుచే మేము అతి నమ్మకముతో ఈ ఆశ్చర్యకరమైన విళ్ళను ప్రజలందరికి 2, 12, 50 బిళ్లలుగల పొట్లములలో అందుబాటు చేయుచున్నాము.

"ఎనాసిన్"గుండెకుహానిచేయదు. మరియుకడుపును తారుమారు చేయదు.

మీ ఊరి దుకాణమునకువెళ్లి, "ఎనాసిన్" అడిగిచూసి, అవసరమయినచో కొనిడించుడు.

ఇండియాలో తయారుచేయువారు:

జియోఫ్రీ మేనర్స్ అండ్ కంపెని లిమిటెడ్. బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ. వైట్‌హాల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ, న్యూయార్కు. యు ఎస్. ఏ. నుండి లైసెన్సు పొందబడినది



వేడి, ఆయిలుకు అపకారముచేస్తుంది! ప్రస్తుతకాలపు మోటారుకారు ఇంజనులు కఠినమగు పనికి, వేగముగా తిరుగుటకు, వేడికి గురియగుచున్నవి. వేసవికాలములో వాటియొక్క పని ఇంకా కష్టతరముగానుండును. ఇంజనులోని ముఖ్య భాగములు వేడెక్కి, ఎక్కువ ఆయిలును ఖర్చు చేయును!

వారు కొనదగినవాటిలో మిక్కిలి చల్లని మరియు కఠినమైన మోబిలాయిల్‌ను వాడినచో మోబిలూబ్రికేషను కలిగి, వేసవికాలములో మోటారునడుపుటకు ఆయిలుఖర్చు సాధ్యమైనంతవరకు తగ్గిపోవునని లక్షలకొలది మోటారుకారుదార్లకు తెలియును.

వారు పెట్రోలు (మోబిల్‌గాస్) ఖర్చుగూడా తగ్గించగలుగుచున్నారు! ఏ కాలములోనైనను ఏ క్రొత్త లేక పాత ఇంజను అయినను మోబిలాయిలు బాగా ఆడించునని పరిక్షలవల్ల రుజువు చేయబడినది.

యీసారి అదే ఆయిలును వాడక, మోబిలాయిలును వాడుడు. ఇది ప్రపంచములో ఎక్కువ విరివిగా అమ్ముచున్న మోటారు ఆయిలు. వేసవికాలములో మెత్తగా, కష్టములేకుండా కారు నడుచును.

మోబిలాయిలు, స్టాండర్డ్—వాక్యూమ్ కంపెనివారి 83 సంవత్సరముల లూబ్రికేషను అనుభవఫలితము. ఇది స్టాండర్డు—వాక్యూమ్ ఆయిల్‌కంపెని వారి చేతనే అమ్మబడుచున్నది.

Mobiloil — మోబిలాయిల్ — మీ ఇంజనుకు రక్షణీయమైనది — మరియు ఖర్చు తగ్గించును

స్టాండర్డ్—వాక్యూమ్ ఆయిల్ కంపెనీ (మెంబర్ల జవాబుదారి పరిమితి గలదైనది)

బొంబాయి, కలకత్తా, కొలంబో, న్యూఢిల్లీ, కరాచి, మద్రాసు, మరియు రంగూను. SVM/5 Telugu

---

పసిపిల్లల లివర్ స్లీను వ్యాధులకు

జమ్మివారి

లివర్ క్యూరును

మించినదేదీ లేదు.

లివర్ వ్యాధులంతు సాధారణ కేసులలోనూ, ముదిరిన కేసులలోనూ గూడ నిశ్చయముగ గుణము నిచ్చి వ్యాధి నివారణ జేయుటలో 38 సంవత్సరాల నుండి కీర్తి గాంచినది.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

మైలాపూరు మద్రాసు, (ఫోన్ నం: 8139)

కలకత్తా, బొంబాయి, లాహోర్, బెంగుళూరు, తిరుచినాపల్లి, బెజవాడ, విజయవగరం.

J. 239 Telugu